# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, ఆగస్టు 20 2023 | పేజీలు




## ఓటు హక్కు...
# ప్రజాస్వామ్యానికి నాంది

**-కలెక్టర్ ప్రావీణ్య**






**వరంగల్, ఆగస్టు 19, మనం ప్రతినిధి :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ను వినియోగించుకోవడం ప్రతీ పౌరుని ప్రథమ కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శనివారం జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో ఓటరు గా నమోదు అలాగె ఓటు హక్కు వినియోగం పైన ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5 కే రన్ కార్యక్రమాన్ని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, హన్మకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ రిజ్వాన్ బాషా తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. జేఎన్ఎస్ స్టేడియం నుండి ఉదయం 6:00 గంటలకు ప్రారంభమైన 5 కే రన్ అంబేద్కర్ విగ్రహం, వరంగల్ కలెక్టరేట్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఓటు హక్కు ప్రాధాన్యత, 18 ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై 5 కే రన్ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓట్ పై ప్రతిజ్ఞ చేసారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వీవీ ప్యాట్స్ ఏర్పాటు చేసి ఓటు ఏ విధంగా వేయవచ్చో అవగాహన కల్పించారు

ప్రధానంగా ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి ఓటింగ్ శాతం పెరగడానికి ఉపయోగపడేలా అధికారులు కృషి చేసారు. 5 కే రన్ సందర్భంగా ఉద్యోగులు, యువతీ యువకులు, కళాశాలల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ -మిగతా 2లో

## నాలాలపై అనధికారిక నిర్మాణాల
# తొలగింపులో వేగం పెంచండి

**-కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**-నయిమ్ నగర్ నాలాపై వరద ప్రభావిత ఎఫ్‌టిఎల్ పరిధిలోని నిర్మాణాల తొలగింపు పరిశీలన**





**వరంగల్, ఆగస్టు 19, మనం ప్రతినిధి :** నాలాలపై అనధికారిక నిర్మాణాల తొలగింపులో వేగం పెంచాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిడబ్ల్యూఎంసీ పరిధిలోని నయిమ్ నగర్ నాలాపై అనుమతి లేకుండా ఎఫ్‌టి ఎల్ లో ఉన్న నిర్మాణాల తొలగింపును పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల టాస్క్ ఫోర్స్ కమిటీ ల సూచనల మేరకు జిడబ్ల్యూఎంసీ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఎన్ఫోర్స్మెంట్ టీం ద్వారా గ్రేటర్ వరంగల్ లోని నాలలపై నీటి వరద ప్రభావిత ప్రాంతాల్లో అనధికారికంగా ఉన్న నిర్మాణాలు తొలగించి, భవిష్యత్ లో భారీ వర్షాలకు వరద బారిన పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. వరదనీరు సులువుగా పోకపోవడం, ఆయా ప్రాంతాలు వరద నీటిలో మునగడం వల్ల టెక్నికల్ కమిటీ నివేదిక మేరకు ప్రభావిత ప్రాంతాల్లో అనధికారిక నిర్మాణాలు తొలగిస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చాడా స్వాతి, సిపి వెంకన్న, జిడబ్ల్యూఎంసీ, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యం

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్ టౌన్, ఆగస్టు 19, మనం న్యూస్ :** దేశాన్ని, రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పరిపాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని, సంక్షేమాన్ని పట్టించుకోలేదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామం లో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 592 రైతులకు గాను రూ 44 లక్షల 50 వేలకు పైగా విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం దేశంలోని పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పేదల గురించి ఆలోచించడం లేదని ఆరోపించారు. ఆ రాష్ట్రాల్లో రూ 4 వేల పింఛన్, రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. తలాపున గోదావరి పరవళ్లు తొక్కుతున్నా వాటిని సద్వినియోగించుకోవాలన్న సోయి ఎందుకు రాలేదని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్ని, ఇన్నీ కావని పేర్కొన్నారు. కరెంట్, విత్తనాలు, సాగు, తాగు నీటి కొరతలతో సతమతమయ్యారని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో నాటి సమస్యలన్నీ దశల వారీగా తీరాయని పేర్కొన్నారు. ప్రజలకు మంచిచేయాలనే ఆలోచన ఉంటే సమస్యలను పరిష్కరించవచ్చని సీఎం నిరూపించారని అన్నారు. వైద్యాన్ని, విద్యను ప్రజల ముంగిట్లోకి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి వారి అభ్యున్నతికి పథకాలు అమలు చేస్తున్నది ఒక్క తెలంగాణనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం

**-కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**వరంగల్, ఆగస్టు 19, మనం బ్యూరో :** శనివారం జెఎన్ఎస్ గ్రౌండ్స్ లో ఓటు హక్కు, ఓటరుగా నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్యా నగరపాలక సంస్థ కమిషనర్ రిజవాన్ బాషా తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుండి ఉదయం 6:00 గంటలకు ప్రారంభమమైన 5కే రన్ అంబేద్కర్ విగ్రహం, వరంగల్ కలెక్టరేట్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఓటు హక్కు ప్రాధాన్యత, 18 ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై 5కే రన్ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించారు. ఓట్ పై ప్రతిజ్ఞ చేసారు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వీవీ ప్యాట్స్ ఏర్పాటు చేసి ఓటు ఏ విధంగా -మిగతా 2లో

## గొర్రెకుంటలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా



**వరంగల్ టౌన్, ఆగస్టు 19, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పర్యటించారు. మున్సిపల్ అధికారులు కలిసి గ్రామంలో పలు కాలనీలలో పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన కుటుంబాలను కలిసి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనులకు ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 237వ రోజు అన్నదానం



**వరంగల్ ములుగు రోడ్డు, ఆగస్టు 19, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వల్లబోజు జయ పుట్టినరోజు వేడుకలు స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్, హనుమకొండ లో జరిగాయి. వలబోజు శ్రావణి-ప్రశాంత్ సహకారంతో ములుగు రోడ్, హనుమకొండ లో ఉన్న స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో 237వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, బిటుకూరి యాకయ్య, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, సృజన, జ్యోతి, భావన, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరా బంద్..

### -కొనసాగుతున్న వాల్వు మరమ్మత్తు పనులు

**జిడబ్ల్యూఎంసీ, ఆగస్టు 19, మనం న్యూస్ :** వరంగల్ మట్టెవాడ లో గల ఈఎల్ఎస్ఆర్ వద్ద వాల్వు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు (ఆదివారం) నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్యాంక్ పరిధిలోని మట్టెవాడ, పోతన రోడ్, బట్టల బజార్, ఎల్లం బజార్ గ్రంధాలయ ప్రాంతం, పాపయ్యపేట చమన్, రామన్నపేట, బీట్ బజార్, పిన్నవారి వీధి, రఘునాథ కాలనీ, ఓఎస్ నగర్ ప్రాంతాలలో నీటి సరఫరా ఉండదని కావున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కొమ్మూరి ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు


**నర్మెట్ట, ఆగస్టు 19, మనం న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాపరెడ్డి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శ్రేణులు శనివారం బైక్ ర్యాలీగా జనగామ కు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు వగలబోయిన యాదగిరి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చెవుల పరశురాములు, భూక్య నరేష్ , పిఎసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, పండ్ల బాల్ నర్సు, బుస అంజయ్య, బైరగోని సురేందర్, ప్రజ్ఞాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పిఆర్‌డి ఇండియా హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా సూదమల్ల ప్రశాంత్ ఎన్నిక



**పరకాల, ఆగస్టు 19, మనం న్యూస్ :** హరిత కాకతీయ హోటల్ హనుమకొండలో ఎన్‌పిఆర్‌డి ఇండియా (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ) ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎన్‌పిఆర్‌డి ఇండియా వ్యవస్థాపక సభ్యులు అడ్డా రాజు అధ్యక్షత వహించారు ఇందులో వ్యవస్థాపక అధ్యక్షులు తుడుం రాజేందర్ రాష్ట్ర అధ్యక్షులు దయనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వికలాంగులు ఐక్యం అయినప్పుడు మాత్రమే హక్కులు సంక్షేమ పథకాలు పరిపూర్ణంగా అమలు జరుగుతాయని అన్నారు. అందుకు అనుగుణంగా సంఘం నిర్మాణం పటిష్టం చేయాలని కోరారు శారీరక వికలాంగుల రోస్టర్ పాయింట్ 10 లోపు కేటాయించాలని ఆమోదించారు. నిరుద్యోగ వికలాంగులకు ఉద్యోగ హామీ పథకం తీసుకురావాలన్నారు. గృహలక్ష్మి దళిత బంధు బీసీ మైనారిటీ పథకాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లను స్థానిక శాసనసభ్యులు జిల్లా కలెక్టర్లు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న సూదమల్ల ప్రశాంత్ ని హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఎన్‌పిఆర్‌డి ఇండియా రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం పటిష్టత కోసం వికలాంగుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## గూగుల్ మీట్ ద్వారా రివ్యూ చేసిన కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, ఆగస్టు 19, మనం న్యూస్ :** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం రోజున తీసుకున్న వీడియో కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాల పైన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా రివ్యూ చేశారు. ఈ రివ్యూలో గృహలక్ష్మి పథకం పైన నియోజక వర్గాల వారిగా స్వీకరించిన ధరఖాస్తులను అర్హత కలిగిన ధరఖాస్తులను గుర్తించి వాటిని ప్రభుత్వ నిబంధన ప్రకారం స్క్రూటీని చేసి ఫీల్డ్ విజిటింగ్ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ నెల 10 వ తేదీ వరకు స్వీకరించిన అర్హత కలిగిన 10 శాతం దరఖాస్తులను ర్యాండమ్ గా మళ్ళీ స్క్రూటీని చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. గృహలక్ష్మి దరఖాస్తుల స్క్రూటీనీలో ఫస్ట్ లెవెల్ సెకండ్ లెవెల్ స్క్రూట్ ని చేయవలసి ఉంటుందని అన్నారు. తహాసిల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ స్థాయి అధికారుల ద్వారా సర్టిఫికేషన్ చేసినట్లయితే గృహలక్ష్మి యాప్ ద్వారా ఎంట్రీ చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. అర్హత కలిగిన ధరఖాస్తులను యాప్ లో ఎంట్రీ చేసేటప్పుడు ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. గృహలక్ష్మి దరఖాస్తుల సేకరణ నిమిత్తం మండల తహసిల్దార్ల కార్యాలయాలలో, మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తు చేయవలసిన లబ్ధిదారులు నేరుగా కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించవచ్చునని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ రివ్యూ లో ఆసరా పెన్షన్లను పునః పరిశీలించి గ్రామాల వారిగా లిస్ట్ సేకరించి ఎంతమంది పెన్షన్ తీసుకోవట్లేదో వారిని గుర్తించి వివరాలు సేకరించి ఎవ్వరైనా స్థానచరణమైనారా, లేదా చనిపోయినారా అనేది నిర్ధారించుకోవాలని, ఎవ్వరైనా చనిపోయినట్లు గుర్తించినట్లు అయితే వారి కుటుంబ సభ్యులైన వారి స్పౌజ్ కి పెన్షన్ మంజూరు చేసే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 26 న నిర్వహించ తలపెట్టిన స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా టార్గెట్ 3 లక్షల మొక్కలు నాటుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఈ ప్లాంటేషన్ లో పెద్ద మొక్కలు నాటాలని అందుకు ఏర్పాట్లను చేయాలని ఆర్డీఓ సంపత్ రావును ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో డిఆర్డిఓ సంపత్ రావు, వివిధ మండలాల తహాసిల్దార్లు ఎంపీడీఓ లు ఎంపీ ఓ లు, డిప్యూటీ కమిషనర్ మున్సిపల్ తదితరులతో రివ్యూ చేశారు.

## ఓటు హక్కు...

**మొదటి పేజీ తరువాయి...** సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గత సాధారణ ఎన్నికల్లో తూర్పులో 73 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని, ఈసారి 100 శాతం ఓటు నమోదు అయ్యేలా అసెంబ్లీ నియోజకవర్గల వారీగా జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాల మీద స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నమన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు అవ్వడం తోపాటు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. దేశాన్ని పాలించే నాయకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన వరమని, ఈ హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో ఓటు హక్కు ఎంతో విలువైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందని, వృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు తమ వివరాలను నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని తెలిపారు. నర్సంపేట, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించిన 5 కే రన్ కార్యక్రమానికి కూడా విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున యువత, స్టూడెంట్స్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం

**మొదటి పేజీ తరువాయి...** వేయవచ్చో అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి.. ఓటింగ్ శాతం పెరగడానికి ఉపయోగపడేలా జిల్లా అధికారులు కృషి చేస్తున్నారు. 5కే రన్ సందర్భంగా ఉద్యోగులు, యువతీ యువకులు, కళాశాలల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ఓటరు నమోదుకు ఆన్ లైన్ ద్వారా గాని ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు పక్రియను ప్రచురణ ప్రతులను పంపిణీ చేసి విస్తృత ప్రచారం చేసినట్లు తెలిపారు. వచ్చే అక్టోబరు ఒకటి నాటికి 18 సంవత్సరములు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఎవరైనా ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే ఇప్పుడు నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత అని అన్నారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఫారమ్ 6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు, ఫారమ్ 8 ద్వారా ఓటరు మార్పులు చేసుకోవచ్చునని, కళాశాలల యాజమాన్యాలు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు చైతన్యంపై ప్రతి వారం ఒక కొత్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఖచ్చితంగా వంద శాతం ఓటు నమోదు కావడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను (ఐ ఓట్ ఫర్ ష్యూర్) అది నా బాధ్యత అని నిర్ణయించుకోవాలని, గతంలో తక్కువ ఓటింగ్ జరిగిన ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అందరూ సహకరించాలని కోరారు.

## గన్‌పూర్‌లో పరుగు ర్యాలీ

**-పాల్గొన్న వివిధ శాఖల అధికారులు**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19, మనం న్యూస్ :** భారత ఎన్నికల కమిషన్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జనగామ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6.00 గంటలకు ఆర్డిఓ ఘన్పూర్, తహసిల్దార్ ఘన్పూర్, ఘనపూర్ నియోజకవర్గం నందలి విద్యార్థులు, 18 సంవత్సరాలు దాటిన ఓటర్లు, యూత్ పిల్లలు, ఎన్‌సిసి విద్యార్థులు 300 మందితో 5 కిలో మీటర్ల పరుగు కార్యక్రమం చేపట్టి ఇట్టి కార్యక్రమంలో "నేను కచ్చితంగా ఓటు వేస్తా" అనే నినాదంతో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన ర్యాలీ పరుగు కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి ఘన్పూర్ ఏసిపి శ్రీనివాసరావు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, అర్జున్, రవీందర్ ఘన్పూర్, సిఐ రాఘవేందర్, రఘునాథపల్లి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నాగరాజు ఘనపూర్ ఏపిఎం కుమారస్వామి సిబ్బంది, ఘన్పూర్ నియోజకవర్గం అన్ని మండలాల తహసిల్దారులు, సిబ్బంది ఎస్ఐ లు వారి సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలి

**-తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన జేర్నలిస్టులు**



**రేగొండ, ఆగస్టు 19, మనం న్యూస్ :** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ రేగొండ మండల వర్కింగ్ జర్నలిస్టులు రేగొండ తహశీల్దార్ సత్యనారాయణ స్వామికి శనివారం వినతిపత్రం అందజేశారు. అక్రిడేషన్, నాన్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీని పట్ల తహశీల్దార్ సానుకూలంగా స్పందించారు. రేగొండ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు పల్నాటి రాజు, రమేష్, భిక్షపతి, ఆనంద్, కమలాకర్, మధు, రాకేష్, రాజు, రణధీర్, బోయిని రాజు, మార్త రాజు, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు..

# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కబ్జారాయుళ్ళ ఏరివేత షురూ




**వరంగల్, ఆగస్టు 19, మనం న్యూస్ :** సామాన్య ప్రజలు పొదుపు చేసుకొని కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలతో పాటు ఉద్యోగ రీత్యా విదేశాల్లో వున్నా వ్యక్తులకు చెందిన స్థలాలపై కన్నేసి మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు వారి స్థలాలను కబ్జాలకు పాల్పడుతున్న భూ భూకబ్జారాయుళ్ళ ఆగడాలను కట్టడి చేసే కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి భూ కబ్జారాయుళ్ల పట్ల ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ కమిషనర్ మరో అడుగు ముందుకేసి భూ కబ్జారాయుళ్లపై పీడీ యాక్ట్ నమోదు కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే నకిలీ జిపిఏ లతో భూ కబ్జాలకు పాల్పడమే కాకుండా తప్పుడు పత్రాలతో బ్యాంక్ రుణాలను పొందిన భూ కబ్జారాయుడిపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ వి రంగనాథ్ శనివారం పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను కేయుసి ఇన్స్పెక్టర్ అబ్బయ్య పీడీ యాక్ట్ ఉత్తర్వులను నిందితుడికి చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో అందజేశారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ గోపాలపూర్ ప్రాంతానికి చెందిన వలబోజు కేదారేశ్వర్ (38), సివిల్ ఇంజనిరింగ్ చేసి తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో అవసరమైన వారికి బ్యాంక్ రుణాలకు కావల్సిన పత్రాలను తయారు చేసి అందజేసేవారు. ఇదే సమయంలో విదేశాల్లో వుండే వ్యక్తులకు సంబంధించిన స్థలాలను జిపిఏ పత్రాలను తయారు చేసేవాడు. ఈ అనుభవంతో నిందితుడు కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖాళీ జాగలపై నజర్ వేసి వాటిపై నకిలీ జిపిఏ లను సృష్టించి స్థలలాను కబ్జా చేసి అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తూ, రాజీ అయితే స్థల అసలు యాజమానుల నుండి లక్షల్లో డబ్బులు గుంజేవాడు. అంతే కాకుండా నిందితుడు తయారు చేసిన నకిలీ జిపిఏ పత్రాలతో పాటు బ్యాంక్ రుణాలకు అవసరమైన తప్పుడు పత్రాలను బ్యాంక్ కు అందజేసి పెద్ద మొత్తం బ్యాంక్ రుణాలు పొందాడు. ఈ కబ్జారాయుడి పై పిర్యాదులు రావడంతో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, కేయుసి పోలీసులు జరిపిన విచారణలో నిందితుడు పాల్పడుతున్న భూ కబ్జాల తీరు వెలుగులోకి రావడంతో పాటు నిందితుడిపై కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు కేసులు నమోదు కావడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని. ఇకపై ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న, వారిని మోసం చేసిన సహించేది లేదని ఇలాంటి చర్యలకు పాల్పడినవారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ కబ్జారాయుళ్లను హెచ్చరించారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ సందర్శించిన ఎమ్మెల్యే చల్లా





**-వర్షంలోనే కొనసాగిన ఎమ్మెల్యే పర్యటన**

**-రూ 1 కోటి 98 లక్షలతో పూర్తయిన పలు అభివృద్ధి పనుల ప్రారంభం**

**పరకాల, ఆగస్టు 19, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన రూ 84 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, రూ 15 లక్షలతో టాయిలెట్స్ బ్లాక్స్, రూ 26 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, రూ 73 లక్షలతో మార్కెట్ యార్డ్ చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఏ ఇబ్బంది కాకుండా మార్కెట్ యార్డ్ లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు కల్పించామన్నారు. పరకాల మార్కెట్ యార్డ్ ను అధునికరణగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న చైర్మెన్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. స్థానిక ప్రజలు మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. గత ప్రభుత్వాల్లో మార్కెట్ యార్డ్ ఏ విధంగా ఉందో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మార్కెట్లు యార్డ్ లు ఏ విధంగా రూపురేఖలు మరాయో చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. దేశంలోని రాష్ట్రాలన్ని తెలంగాణ వైపు చూసేల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యారా బాలును పరామర్శించిన రాష్ట్రవికలాంగుల చైర్మన్



**హనుమకొండ, ఆగస్టు 19, మనం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు యారా బాలకృష్ణ అనారోగ్యం పాలవడం తనను మనస్థాపాన్ని గురిచేసిందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. శనివారం మధ్యాహ్నం వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడు, కేయూ ఉద్యమకారుడు యారా బాలకృష్ణ అనారోగ్యంతో ఇటీవల హైదరాబాద్ లో చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా బాలకృష్ణ నివాసంలో కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకుని మళ్ళీ మామూలుగా బయటికి రావాలని తోటి మిత్రుల సమక్షంలో కొంత ఆర్థిక సహాయం అందించాడు.రాష్ట్ర దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి తో పాటు కేయూ ఉద్యమ కారులు, పార్టీ యువజన నాయకులు డా.బి.వీరేందర్ , డా.పి.కొమురయ్య, డా.రంజిత్, జున్న రాజు, బండారి సుమన్ మహమ్మద్ భాష , పాత్రికేయ మిత్రుడు నగేష్ దేవరకొండ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**కాటారం, ఆగస్టు 19, మనం న్యూస్ :** కాటారం మండలంలోని గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన కొలువురు తిరుపతి గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లతా రాజిరెడ్డి ఏసిపి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు శనివారం రూ 2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంకణాల శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోకల మధుకర్, నాయకులు కంకణాల రఘునందన్ రెడ్డి, కొండేటి విజయ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



**నర్మెట్ట, ఆగస్టు 19, మనం న్యూస్ :** ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె జయంతిని పురస్కరించుకొని ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కొంపెల్లి భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి జనార్ధన్, మండల కోశాధికారి బొడికే వినోద్, కార్యదర్శి వలబోజు రమేష్, గుండేటి చందర్, కుటుంబ భరోసా కన్వీనర్ కరుణాకర్, శ్రీకాంత్, ఆంజనేయులు, రాకేష్, లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం కోసం రైతులకు కేటాయించారు

### -స్వభావ లాభం ఓ సామజికవర్గం విక్రయం

**లింగాలఘ ణపురం, ఆగస్టు 19, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని బోరబండ సమీపంలో సర్వే నెంబర్ 105,106,113 తదితర నెంబర్ లో 19 ఎకరాల భూమిని చుట్టూ ప్రక్కల రైతులు, గ్రామ రైతులకు, గొల్ల కురుమలకు పశు గ్రాసంకు కేటాయించారాని ప్రసూతం ఆ భూమిని ఓ సామజికవర్గం కులస్థులు ముందుగా కౌలు రూపంగా ఇచ్చి తరువాత భూమిని అమ్ముకునేదుకు చూస్తున్నారని చుట్టుప్రక్కల రైతులు ఆరోపణ చేస్తున్నారు. చుట్టూ ప్రక్కల రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని బోడబండ సమీపంలో పశుగ్రాసం కోసం పడావుపడ్డ చెలుకను చుట్టుప్రక్కల రైతులకు, గొల్ల కురుమలకు కేటాయించిగా ఆ భూమిని ప్రస్తుతం గొల్ల కురుమ కులస్థులకు కేటాయించారాని అంటూ భూమిని వారి సొంత అవసరాల కోసం అమ్ముకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు తెలిపారు. చుట్టూ ప్రక్కల రైతులు పశువులను తీసుకోని మేత కోసం భూమి దగ్గరకు వేళ్ళుతే రానివ్వటం లేదని, దీనితో రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన భూమిలో పశువులు, గొౖరెలు, మేకలు మేతకోసం అందరికీ అవసరం ఉంటుందని అడుగగా, మీకు అవసరం లేదంటూ భూమిలోనికి రానివ్వకుండా పశువులని మేకలని గొౖరెలను, వెళ్లకొడుతున్నారని తెలిపారు. పశు గ్రాసం కోసం ఏర్పాటుచేసిన, భూమిలో రైతులందరికీ సమాన హక్కు ఉంటుందని చుట్టుప్రక్కల రైతులకు, గ్రామ రైతులకు న్యాయం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎన్ ప్రవీణ్, నీలం మోహన్, లింగరాజు, భీమయ్య, బి శ్రీను, తిరుమల్, సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు పదివేలు ఇచ్చినా నిన్ను ఓడించడం ఖాయం

### -దళితులు అంటే నీకెందుకు అంత అలుసు

### -మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



**పరకాల, ఆగస్టు 19, మనం న్యూస్ :** ఓటుకు పదివేలు ఇచ్చిన నిన్ను ఓడించడం ఖాయం ధర్మారెడ్డి అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శపథం చేశారు పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులంటే నీకెందుకు అంత అలుసు అని ఏ దళిత బిడ్డకైనా నీవు షేక్ హ్యాండ్ ఇచ్చిన ఫోటో ఉందా అని ప్రశ్నించారు ఎన్నికలకు దళిత ఓట్లు కావాలి కానీ వారి ఫంక్షన్లకు వెళ్లడం నీకు అసహ్యం వారితో మాట్లాడడం నీకు ఇష్టం ఉండదు అలాంటి వారి ఓట్లు నీకెందుకని అన్నారు. నామీద అవాకులు చివకులు విసురుతున్న నీకు ఆ అవసరం రాదని నీవు నియోజకవర్గంలో లేకుండా చేయడమే నా ధ్యేయమని అన్నారు. నీ దుష్ట పరిపాలనను పరకాల ప్రాంతం నుండి దూరం చేసేందుకే నేను ఆ యమధర్మరాజునుండి ఆజ్ఞ తీసుకొని వచ్చానని నిన్ను ఓడించడం ఖాయమని హెచ్చరించారు. రెండు పర్యాయలు నీకు గట్టి పోటీ ఇచ్చే నాయకుడు లేకపోవడంతో నువ్వు గెలిచావని ఎప్పటికీ ఒకే పరిస్తితులు ఉండవని ఈసారి మొలుగూరి బిక్షపతి పరకాల లో ఉన్నాడనే విషయం మర్చిపోవద్దని అన్నారు. నేను ఏ పరిస్థితిలో ఉన్న ఎక్కడ ఉన్న బిజెపి కమలం గుర్తే పరకాలలో ఉంటుందని శపథం చేశారు ఓటుకు పదివేలు ఇచ్చి తులం బంగారం పెడతానే మాటలు నీ అనుచరుతో అంటున్నావని 10000 ఇచ్చి పరకాల నా ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి తులం బంగారం పెట్టిన తీసుకొని ఓటు మాత్రం బిజెపికే వేస్తారని అన్నారు. అభివృద్ధి ప్రదాత అభివృద్ధి ప్రధాత ఆని మీ అనుచరులతో డప్పులు కొట్టుకునే చల్ల ధర్మారెడ్డి ఏం అభివృద్ధి చేసినవో తెలపాలని ప్రశ్నించారు రాజకీయ ముసుగులో కాంట్రాక్ట్ పనులు చేస్తున్నావని మీ చుట్టూ ఉన్నవారు కూడా నిన్ను నమ్మే పరిస్థితి లేరని పార్టీని నమ్ముకున్న వారిని నట్టేట ముంచిన ఘనత నీదని తాపతాపకు కొత్త అనుచరులను మారుస్తూ అవసరం తీరాక వాళ్ళని తొక్కుతున్న విషయం ఎవరు మర్చిపోలేదని అన్నారు వచ్చే ఎన్నికలలో నీ సత్తా ఏంటో చూపెట్టాలని నిన్ను నియోజకవర్గానికి రాకుండా ఎట్లా తరిమికొట్టాలో పరకాల ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. నా రాజకీయ అనుభవంలో ఎంతోమంది రాజకీయ నాయకులను చూశానని నీ అంత స్వార్ధపరుడు ఇప్పటివరకు పరకాల నియోజకవర్గంలో లేడని నీ స్వార్థ రాజకీయాలకు ఎంతోమంది యువతీ, యువకులను, దళితులను, బీసీ బిడ్డలను బలి చేస్తున్నవని వారందరూ నీ కపట రాజకీయాలు చూసి నిన్ను బొంద పెట్టేందుకు సిద్ధమైనారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, సీనియర్ నాయకులు కానుగుల గోపీనాథ్, బొచ్చు వరప్రసాద్, బొచ్చు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

### కిట్స్ వరంగల్‌లో 2023-24 విద్యాసంవత్సరానికి

# ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్









**హసన్‌పర్తి, ఆగస్టు 19, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ 2023-24 విద్యాసంవత్సరానికి బిటెక్ లో కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 18 వ ఆగస్టు రోజున ఘనంగా ప్రారభమయ్యిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. రెండవ రోజు శనివారం కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ఆధ్వర్యంలో 2023-24 విద్యాసంవత్సరానికి బిటెక్ లో నూతనంగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ ను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని 5 వేదికలలో ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, మెకానికల్ సెమినార్ హాల్ లలో ఈ ప్రోగ్రామ్ (యస్ఓపి) ని ప్రతి రోజు 20 సెషన్ లలో 20 అక్టివిటిస్ లను విజయవంతంగా నిర్వహించినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, మాజీ రాజ్య సభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బందిని ఇట్టి ప్రోగ్రాంను నిష్ణాతులైన ఆచార్యులచే నిర్వహించినందుకు అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌ల లక్ష్యం ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో పాటు ఎక్స్‌ట్రా కరిక్యులర్ ఆక్టివిటీస్ ద్వార నైపుణ్యం, నాణ్యతలను నేర్చుకోవాలి ఇతర విద్యార్థుందరికీ అందించడం అని డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ వి శంకర్ తెలిపారు. పరిపూర్ణ ఇంజనీర్లుగా ఎదగడానికి, వారి కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, ఇన్నోవేటివ్ థింకింగ్, టెక్నికల్ స్కిల్స్, మేనేజిరియల్ అటిట్యూడ్, ఇంటరాక్టివ్ సామర్థ్యాలు, బలమైన హ్యూమన్ రిసోర్స్ బేస్ ను పెంపొందించే సాధనంగా ఉపయోగ పడుతుందన్నారు.డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, వివిధ విభాగాల విభాగాధిపతులు డా పి నిరంజన్, డా డి ప్రభాకర చారి, డా కె శివశంకర్, డా ఎస్ నరసింహ రెడ్డి, రిసోర్స్ పర్సన్లు డా వి చంద్రశేఖర్ రావు, డా చంద్రభాయి (టిపిఓ), డా హెచ్ రమేష్ బాబు, డా సతీష్ చంద్ర, డా ఎం రణదీర్ కుమార్, డా కె రాజేంద్ర ప్రసాద్, డా పి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులకు గొడుగులను పంపిణీ చేసిన రాజనాల శ్రీహరి





**వరంగల్ టౌన్, ఆగస్టు 19, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని స్టేషన్ రోడ్, పోస్ట్ ఆఫీస్, చౌరస్తా జేపిఎన్ రోడ్, చౌరస్తాలలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల సందర్భంగా రోడ్డు మీద తమ కుటుంబాల అవసరాలకోసం వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులను చూసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి చలించిపోయి తన వంతు సహాయంగా మంత్రివర్యులు కేటీఆర్ పేర్లతో కూడిన గొడుగులను చిరు వ్యాపారస్తులకు పంపిణీ చేశారు. కృష్ణారెడ్డి, అభిలాష్, కార్తీక్, శ్రవణ్, సంజయ్, మట్టెవాడ కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే దాస్యం వినయ్



**కాజీపేట, ఆగస్ట్ 19, మనం న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ కార్యకర్త పాము రాజేష్ కుమార్ ఇటీవల ప్రమాదానికి గురి కాగా కాజిపేట్ రహిమత్ నగర్ లోని వారి స్వగృహానికి ప్రభుత్వ చీఫ్ స్థానిక శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ వెళ్లి ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబానికి అండగా నేను ఉంటానని చెప్పి ఆర్థిక సాయం చేయడం జరిగింది, ప్రతి ఒక్క ఉద్యమకారుడిని కార్యకర్తని కంటికి రెప్పల కాపాడుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

## క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ భుజాలపై ఐపిఎస్ అక్షరాలను అలంకరించిన డిజిపి



**వరంగల్, ఆగస్టు 19, మనం న్యూస్ :** ఐపిఎస్ హోదా పొందిన క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ భుజాలపై ప్రభుత్వం జారీ చేసిన ఐపిఎస్ అక్షరాలను తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ శనివారం అలంకరించారు. హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల ఐపిఎస్ హోదా పొందిన డిసిపి స్థాయి అధికారులకు రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి చేతులమీదుగా పోలీస్ అధికారుల భుజాలపై ఐపిఎస్ అక్షరాలను అలంకరించారు. ఈ సందర్భంగా క్రైమ్ డిసిపి మురళీధర్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తోపాటు డిసిపి లు, ఇతర పోలీస్ అధికారులు అభినందనలు తెలియజేసారు.

# యాదవుల మద్దతు బిఆర్ఎస్‌కే

**-200 యాదవ కుటుంబాలు ఏకగ్రీవ తీర్మానం చేస్తు బిఆర్ఎస్ లో చేరిక...**

**-గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా..**



**వరంగల్, ఆగస్టు 19, మనం ప్రతినిధి :** గొర్రెకుంట గ్రామంలో 200 యాదవ కుటుంబాలు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి రెడ్డి సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేస్తు బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందలంటే బిఆర్ఎస్ పార్టీకే మద్దతివ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ప్రజలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని ఆదరణ లభిస్తుందన్నారు. నిరు పేదల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. అన్ని వర్గాల వారికి కేసీఆర్ సముచిత న్యాయం కల్పిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా యాదవ కులస్థులకు సీఎం కేసీఆర్ ఆర్థికంగా ఆదుకుంటూన్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సర్కారు అన్ని వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషిచేస్తున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకొని పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. మన సంక్షేమ పథకాలే దేశానికి దిక్సూచిలా మారడం గర్వించదగ్గ విషయమన్నారు. రాజకీయ లబ్ధి కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీలో చేరిన వారిలో మ్యాదరబోయిన వెంకటేశ్వర్లు, ముక్కెర రవి, యాదవ సంఘం అధ్యక్షులు పెరబోయిన రాజు, కాసాని సమ్మయ్య, జక్కుల బాబు, బైకాని కోమురెల్లి, గాజు మల్లేశం, యుగెందర్, కాసాని రాజు, గాజు రమేష్, శ్రీను, బొంతల సాంబయ్య, కీర్తి అఖిల్, గాజు సురేష్, రమేష్, కాసాని రాములు, చేరాలు, సాంబయ్య, బికాని బిక్షపతి, పెరబోయిన పవన్, పిండి మహేష్, జక్కుల రాజు, కిరణ్, గాజు సతీష్, రాజు, పిండి యాదగిరి, గాజు సరోజన, మ్యాకల అనిత, బురం భాగ్యం, మ్యాకల ఐలమ్మ, గడ్డబోయిన పద్మ, రాజమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, డివిజన్ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్య కర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ భాస్కర్‌కు ఘనంగా సన్మానం



**లింగాల ఘణపురం, ఆగస్టు 19, మనం న్యూస్ :** మండలంలోని నెల్లుట్ల గ్రామానికిచేందిన మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎనుగందుల భాస్కర్ ను జనగామ జిల్లాలోని ఓం సాయి గార్డెన్ లో జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఘనంగా శనివారం సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ నా యొక్క నైపుణ్యాన్ని చూసి, నాకు సన్మానం చేసినందుకు ఫోటో అసోసియేషన్ వారికి రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, గోలి చంద్ర ప్రకాష్, గౌరవ అధ్యక్షులు, కాముని రాము, జిల్లా ఉపాధ్యక్షులు, నారగోని విజయ్ కుమార్, పసునూరి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి, వలబోజు శ్రీను, కార్యవర్గ సభ్యులు, రావుల భాస్కర్, గుండు రాజశేఖర్, దామర లక్ష్మణ్, సాయి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో రాణించాలి

**నర్మెట్ట, ఆగస్టు 19, మనం న్యూస్ :** యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జనగామ ఏసిపి కొత్త దేవేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇటీవల జనగామలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫోటో వీడియో గ్రాఫర్స్ క్రికెట్ క్రీడోత్సవాలలో ప్రథమ స్థానంలో నర్మెట్ట, ద్వితీయ స్థానంలో పాలకుర్తి టీములు నిలిచాయి . కాగా జిల్లా అధ్యక్షుడు గోలి చంద్రప్రకాష్, కోశాధికారి వలబోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొత్త దేవేందర్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. బెస్ట్ క్రికెటర్ గా నర్మెట కెప్టెన్ వినోద్ కుమార్ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు





**పరకాల, ఆగస్టు 19, మనం న్యూస్ :** పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఆముదాలపల్లి తిరుపతి గౌడ్ (54) శనివారం ఉదయం తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా చెట్టు జారి కింద పడడంతో కుడి చెయ్యి కుడి కాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. తోటి గీత కార్మికులు తిరుపతి గౌడ్ ను చూసి వెంటనే పరకాల ప్రభుత్వ హాస్పిటల్ తరలించడం జరిగింది. వృత్తిలో భాగంగా కిందపడిన గీత కార్మికునికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గౌడ సంఘ నాయకులు అముదలపల్లి శ్రీనివాస్ గౌడ్ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ అముదలపల్లి అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు

# జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్లు, బల్దియా కమిషనర్







**వరంగల్, ఆగస్టు 19, మనం ప్రతినిధి :** ఎస్‌విఈఈపి (సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్) లో భాగంగా ఓటరు చైతన్యం, అవగాహన కలిగించడం, ఓటరు అక్షరాస్యత ప్రోత్సహించడం కోసం భారత ఎన్నికల సంఘం యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ లో భాగంగా శనివారం హన్మకొండ లోని జేఎన్‌ఎస్ గ్రౌండ్స్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల సంయుక్త ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ర్యాలీ హన్మకొండ, వరంగల్ జిల్లా ల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఎన్‌ఎస్ స్టేడియం నుండి హన్మకొండ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం వరకు 5 కే రన్ నిర్వహించారు. ఇందులో వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఎన్నికల సంఘం వారు సూచించిన ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. 5 కే రన్ అనంతరం హన్మకొండ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా సంతకాల సేకరణలో భాగంగా కలెక్టర్లు, కమీషనర్, ఇతర ఉన్నతాధికారులు ఏర్పాటు చేసిన బ్యానర్ పై సంతకాలు చేశారు.





# నేడే కుడా యూని సిటీ లే అవుట్ ప్లాట్ల వేలం





## కుడా చైర్మన్ సుంసరాజ్, వైస్ చైర్మన్ రిజ్వాన్ బాషా

**జిడబ్ల్యూఎంసీ, ఆగస్టు 19, మనం న్యూస్ :** కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ రోజు (ఆదివారం) ఉదయం 11 గంటల నుండి ఉనికిచర్ల లో యుని సిటీ కుడా లే అవుట్ రెసిడెన్షియల్ ప్లాట్లను అక్షన్ చేస్తున్నట్లు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుడా చైర్మన్ సుందర్ రాజ్, వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా లు కోరారు. శనివారం వారు ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల లో కుడా లే అవుట్ ప్లాట్ల వేలం ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ సుందర్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి జరుగుతున్న ప్రాంతాల్లో హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరమేనని, ఇలాంటి నగరంలో కుడా ఆధ్వర్యంలో ఉనికిచర్ల లో భారీ ప్రాజెక్టుతో కుడా ముందు అడుగు వేసిందని అన్నారు. కుడా అంటేనే ఓ నమ్మకమని అలాంటి నమ్మకమే నేడు కుడా ఆధ్వర్యంలో ఉనికిచర్ల లో 135 ఎకరాల్లో యుని సిటి వెంచర్ లో త్రాగునీరు, వాటర్ ట్యాంక్, అండర్ డ్రైనేజీ, 40 ఫీట్ల రోడ్డు, 100 శాతం వాస్తు, అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ, చిల్డ్రన్ పార్క్, అవెన్యూ ప్లాంటేషన్ తో ఎంతో అద్భుతంగా తీర్చె దిద్దుతోందని అన్నారు. నేషనల్ హైవే ఓఆర్ఆర్ నుండి అతి సమీపంలో అద్భుతమైన రోడ్డు సౌకర్యం కలిగి ఉన్నదని అన్నారు. యుని సిటి వెంచర్ తీర్చి దిద్దుతోందని, మొదటి విడతలో 50 ప్లాట్లను వేలం వేయనున్నామని, 200, 300 గజాల ప్లాట్లను తయారు చేయడం జరిగిందని అన్నారు. వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ నేటి ఉదయము 11 గంటల నుండి ఉనికిచర్ల లో జరిగే ప్లాట్ల వేలానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వేలంలో పాల్గొనే ఆసక్తి గల వారు రూ. 25 వేల ఈఎండి (ఇయర్‌నెస్ట్ మనీ డిపాజిట్) డిపాజిట్ చెల్లించాలని, వేలంలో ప్లాట్ రానిచో అట్టి రుసుమును వారికి తిరిగి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్లాట్ వేలం కనీసం ధర నిర్ణయించడం జరిగిందని, వేలంలో అధిక ధర పాడిన వారికి ప్లాట్ దక్కుతుందన్నారు. పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, యూఏఈ సిద్దార్థ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## పిసి-పిఎన్‌డిటి కార్యక్రమంపై ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, ఆగస్టు 19, మనం ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం పిసి-పిఎన్‌డిటి కార్యక్రమం పైన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 రూల్స్ 1996 ప్రకారం అనుసరించి విధి విధానాలపై ప్రభుత్వ, ప్రైవేటు గైనకాలజిస్ట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్, రాధాదేవి, జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ రంగనాధ్ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రాధాదేవి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, లింగ నిర్ధారణ పరీక్షలు చేపడితే, అబార్షన్లు చేసిన వైద్య అధికారుల పైన, ఆస్పత్రుల పైన, ప్రోత్సహించిన వారికి, బంధువులకు, కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత పైన ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, మండల స్థాయిలో ఇదే విధమైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆడపిల్లల పైన పూర్తిగా వివక్షత చూపకూడదని, మగ పిల్లలతో పాటు ఆడపిల్లకు సమాన హక్కులతో పై చదువులు చదివించాలని, అన్ని ఆసుపత్రుల్లో, స్కానింగ్ సెంటర్లో పిసి-పిఎన్‌డిటి యాక్ట్ సంబంధించిన పోస్టర్స్, బోర్డులను ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు నిర్దేశించినారు.

జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏవి రంగనాథ్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో ఎన్నోసార్లు ఆస్పత్రులపైన దాడులు నిర్వహించామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆస్పత్రులను వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి గుర్తించి వారి పైన కఠిన చర్యలు చేపట్టడంతో పాటు జరిమానా విధించి, జైలుకు కూడా పంపించడం జరిగిందని అన్నారు. బ్రూణ హత్యలు చేపట్టకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని ఆసుపత్రి యజమాన్యాన్ని హెచ్చరించడం జరిగింది.

ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల ఆవశ్యకత పైన అవగాహన తప్పనిసరిగా పెంపొందించాల్సిన అవసరం ఉందని, సమాజంలో ఆడైనా, మగైనా సమాన హక్కులు కల్పించవలసిన భాధ్యత మన అందరిదని అన్నారు. బంధువులు తల్లిదండ్రులు మళ్లీ ఆడపిల్ల పుట్టిందని ఆస్పత్రులు ఆశ్రయించిన గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని, రేపటి తరానికి ఆడపిల్ల ఎంతో అవసరమని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలు రాణిస్తున్నారని, అందుకోసం బృణ హత్యలను పూర్తిగా వ్యతిరేకించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో లాగ్ బుక్స్ తదితర రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే %ూజదూచీఱ ాూ<% ప్రకారం ఏ ఏ శిక్షలు అమలు చేయవచ్చుననేది కాషన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లు 102 ఉండగా అందులో నుండి 34 సెంటర్లు పనిచేయడం లేదని తెలిపినారు. ఈ చట్ట ప్రకారము ప్రతి స్కానింగ్ సెంటర్లో నిర్వహించవలసిన రిజిస్టర్లు, పోస్టర్స్, ఫామ్ లు ఆన్‌లైన్ లో పొందుపరచాలని తెలిపినారు. ఈ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే సెక్షన్ల ప్రకారం శిక్షలు తప్పవని తెలిపినారు. గైనకాలజిస్టులో ఒకరిద్దరు తప్పు చేయడం వలన వైద్య వృత్తికి చెడు పేరు వస్తుందని అన్నారు. కాబట్టి అట్టి వారిని గుర్తించి అవగాహన కల్పించాలని బ్రూణ హత్యలు చేయకుండా సమన్వయంతో పని చేయడం వలన మాత్రమే లింగ వ్యత్యాసంలో భేదం లేకుండా చూడాలని కోరినారు.

అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరుషరాములు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో కొన్ని మండలాలు లింగ నిష్పత్తిలో చాలా భేదాలు ఉన్నవి. అట్టి మండలాలలో కలెక్టర్ ఆదేశాల ప్రకారము అభ్యుదయ సేవా సమితి సభ్యులను ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమాజంలో ఆడ మగ అనే భేదం లేకుండా తెలియజేస్తూ, ఆడపిల్ల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జేయు కేంద్రాలపై నిఘా పెట్టుచు తప్పు చేసిన వారిని చట్ట ప్రకారము శిక్షించడానికి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జడ్జ వెంకటేశ్వర్లు సత్యేంద్ర, డిసిపి వరంగల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్స్, డిప్యూటీ డిఎంహెచ్ఓ లు, ప్రోగ్రాం అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్టు, వైద్యాధికారులు డిప్యూటీ డెమోలు, వైద్య ఆరోగ్యశాఖ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.